నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

ఆదివారం 8 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 8, 2023 | RANGAREDDY | పేజీలు : 12 PAGES


### పండుగలా ప్రారంభోత్సవాలు

చేవెళ్ల నియోజకవర్గంలోని చందన్‌వెల్లి, సీతారాంపూర్‌లలో రూ.1,550కోట్లతో ఏర్పాటు చేస్తున్న రెండు కంపెనీలకు ఇటీవల శంకుస్థాపన చేసిన మంత్రి కేటీఆర్, షాద్‌నగర్ నియోజకవర్గంలో రూ.270కోట్లతో చేపట్టనున్న పనులకూ ప్రారంభోత్సవాలు చేశారు. లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు పంపిణీ చేశారు. మంత్రులు హరీశ్‌రావు, సబితారెడ్డి కందుకూరులో మెడికల్ కాలేజీకి శంకుస్థాపన చేయడంతోపాటు రావిర్యాల ఉన్నత పాఠశాలలో సీఎం అల్పాహార పథకానికి శ్రీకారం చుట్టారు. ఇవేకాకుండా నిత్యం ఏదో ఒక చోట్ల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజల అభిమానాన్ని చూరగొంటున్నారు.



# నిత్యం ప్రజల్లోనే..

## శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో మంత్రులు, ఎమ్మెల్యేలు బిజీ బిజీ


వికారాబాద్‌లో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్ (ఫైల్)

8

**మరోసారి గెలుపే లక్ష్యంగా** బీఆర్ఎస్ దూసుకెళ్తున్నది. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, పూర్తయిన పనుల ప్రారంభోత్సవాలతో ఎమ్మెల్యే అభ్యర్థులు నిత్యం ప్రజల మధ్యనే ఉంటున్నారు. మంత్రి సబితారెడ్డితోపాటు ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు వరుసబెట్టి ఉమ్మడి జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ప్రగతి నివేదన సభలు నిర్వహిస్తూ పదేండ్లుగా బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూనే.. కాంగ్రెస్, బీజేపీల అసలు స్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నారు. అంతేకాకుండా ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు ఊపందుకున్నాయి. సీఎం కేసీఆర్ పాలనకు ఆకర్శితులై ఇతర పార్టీల ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. ఒక పక్క ఊరూరా అభివృద్ధి, సంక్షేమ జాతర, మరోవైపు భారీ చేరికలతో బీఆర్ఎస్ తిరుగులేని శక్తిగా అవతరిస్తున్నది. ఇవన్నీ బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో నయా జోష్ నింపుతుండగా.. బీజేపీ, కాంగ్రెస్ నేతల్లో మాత్రం గుబులు పుట్టిస్తున్నాయి.

-రంగారెడ్డి, అక్టోబర్ 7(నమస్తే తెలంగాణ)


కందుకూరులో మెడికల్ కాలేజీకి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు హరీశ్‌రావు, సబితారెడ్డి(ఫైల్)

### ఇబ్రహీంపట్నంలో జిల్లా అదనపు న్యాయస్థానం

**ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం..**

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 7 : ఇబ్రహీంపట్నానికి 15వ జిల్లా అదనపు న్యాయస్థానం మంజూరైంది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం జీవోను జారీచేసింది. ప్రస్తుతం ఇబ్రహీంపట్నంలో నాలుగు న్యాయస్థానాలుండగా.. తాజాగా జిల్లా అదనపు న్యాయస్థానాన్ని కేటాయించింది. త్వరలోనే ఈ కోర్టును ప్రస్తుతం ఉన్న కోర్టు ఆవరణ ముందున్న ఉర్దూ రెసిడెన్షియల్ పాఠశాల భవనంలో లేదా కోర్టు పైన తాత్కాలికంగా భవనాన్ని నిర్మించి ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తున్నది. ఇక నుంచి ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, కందుకూరు, మహేశ్వరం తదితర కోర్టు పరిధిల్లోని కేసులు ఇబ్రహీంపట్నం అదనపు న్యాయస్థానంలో పరిష్కరించబడుతాయి. ప్రస్తుతం ఈ కోర్టుల పరిధిలోని జిల్లా కేసులన్నీ ఎల్‌బీనగర్ కోర్టుకు వెళ్తుండడంతో ఆయా ప్రాంతాల కక్షిదారులు అక్కడకు వెళ్లాల్సి వస్తున్నది. ఇబ్రహీంపట్నంలోనే జిల్లా అదనపు న్యాయస్థానం ఏర్పాటైతే జిల్లాకోర్టు పరిధిలోని కేసులు ఇక్కడే జడ్జీలు విచారిస్తారు. త్వరితగతిన జిల్లా అదనపు న్యాయస్థానాన్ని ప్రారంభించేందుకు బార్ అసోసియేషన్ కృషిచేస్తున్నది.

## బీఆర్ఎస్ పథకాలతో విపక్షాలు బేజారు

- కేటీఆర్ కృషితో ప్రపంచ చిత్రపటంలో జిల్లా ఉనికి
- హైటెక్ సిటీగా మారనున్న షాబాద్
- 'పాలమూరు-రంగారెడ్డి'తో ఉమ్మడి జిల్లాలో 6లక్షల ఎకరాలకు సాగునీరు
- మంత్రి డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి
- షాబాద్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

8


షాబాద్ : మంచన్‌పల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, జడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి


కడ్తాల్ పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న హోంమంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

## తెలంగాణ పోలీస్ నంబర్‌వన్

- దేశంలో ఉన్న సీసీ కెమెరాల్లో 64 శాతం కెమెరాలు తెలంగాణలోనే..
- హోంశాఖ మంత్రి మహమూద్‌అలీ
- కడ్తాల్‌లో నూతన పోలీస్‌స్టేషన్ భవనం ప్రారంభం
- పాల్గొన్న ఎంపీ రాములు, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, డీజీపీ అంజనీకుమార్, సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర

7

## మౌలిక వసతుల కల్పనకు సర్కార్ పెద్ద పీట

- అత్యధిక నిధులతో గ్రామాలు, పట్టణాల్లో పెద్ద ఎత్తున సౌకర్యాలు
- విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి
- మహేశ్వరం నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన
- బాలాపూర్ మండలంలో రూ.75కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

సెంటర్ స్ప్రెడ్‌లో..


బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి